# శ్రీమద్భగవద్గీత : 1 2 వ అధ్యాయం

# భక్తి యోగం




: వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

## శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 98862 65225

# పూజ్య గురుదేవులు



జ్ఞానప్రపూర్ణ

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)**

వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట

Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716

Email : care@srichalapathirao.com

Visit www.srichalapathirao.com to listen Pravachanas

# ఓం శ్రీ కృష్ణపరబ్రహ్మణేనమః

# శ్రీమద్భగవద్గీత

# అధ ద్వాదశోధ్యాయః

# భక్తి యోగః

**అర్జున ఉవాచ:**

**శ్లో||** ఏవం సతత యుక్తాయే భక్తాస్త్వాం పర్యుపాసతే|
యేచాప్యక్షర మవ్యక్తం తేషాంకేయోగ విత్తమాః || (1)

**తా||** అర్జుడన్నాడు : ఈ ప్రకారంగా నిరంతరము నీ యందే మనస్సు నిలిపి ఏ భక్తులు నిన్ను ఉపాసన చేస్తూ ఉన్నారో వారు; ఎవరైతే అవ్యక్తము, నాశరహితము ఐన పరబ్రహ్మమును ఉపాసన చేస్తున్నారో వారు; ఈ ఇరువురిలోను ఎవరు యోగాన్ని తెలిసిన శ్రేష్ఠులు?

**శ్రీ భగవానువాచ:**

**శ్లో||** మయ్యా వేశ్య మనో యేమాం నిత్యయుక్తా ఉపాసతే|
శ్రద్ధయా పరయోపేతాః తేమేయుక్తతమో మతః|| (2)

**తా||** భగవానుడంటున్నాడు: నాలో మనస్సు నిలిపి, నిరంతర దైవచింతనా పరులై, మిక్కిలి శ్రద్ధతో కూడిన వారై ఎవరు నన్ను ఉపాసిస్తారో వారే శ్రేష్ఠులని నా అభిప్రాయం.

**శ్లో||** యేత్వక్షర మనిర్దేశ్యం అవ్యక్తం పర్యుపాసతే|
సర్వత్ర గమచింత్యంచ కూటస్థమ చలం ధ్రువం || (3)



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**తా||** ఎవరైతే అక్షరుడు, అనిర్దేశ్యుడు, ఇంద్రియ అగోచరుడు, సర్వవ్యాపి, చింతించనలవి గానివాడు, కూటస్థుడు, కదలిక లేనివాడు, స్థిరంగా ఉండేవాడు అయిన పరమాత్మను ఉపాసిస్తారో - - -

**శ్లో||** సంనియమ్యేంద్రియ గ్రామం సర్వత్ర సమబుద్ధయః|
తే ప్రాప్నువంతి మామేవ సర్వభూతహితే రతాః|| **(4)**

**తా||** అన్ని ఇంద్రియాలను నిగ్రహించి, అంతటా సమబుద్ధితో వ్యవహరిస్తూ, సమస్త ప్రాణుల యొక్క శ్రేయస్సునందు ఆసక్తి గలవారై ఎవరు నన్ను ఉపాసిస్తారో వారు నన్నే పొందుతారు.

**శ్లో||** క్లేశోఽధిక తరస్తేషాం అవ్యక్తా సక్త చేతసాం|
అవ్యక్తాహి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే|| **(5)**

**తా||** నిర్గుణోపాసన యందు ఆసక్తి గలవారికి ప్రయాస చాలా ఎక్కువ. ఎందుకంటే దేహధారులైన వారు నిర్గుణోపాసన ద్వారా అవ్యక్త పరమాత్మను అందుకోవటం కష్టం.

**శ్లో||** యేతు సర్వాణి కర్మాణి మయిసన్యస్య మత్పరాః|
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే|| **(6)**

**తా||** సర్వకర్మలను నాయందే సన్యసించి, నన్నే పరమలక్ష్యంగా పెట్టుకొని, అనన్యమైన యోగంతో ఎవరైతే నన్ను ధ్యానిస్తూ ఉపాసిస్తారో - - -

**శ్లో||** తేషామహం సముద్ధర్తా మృత్యు సంసార సాగరాత్|
భవామి నచిరాత్ పార్థ! మయ్యావేశిత చేతసాం|| **(7)**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**తా|| పార్థా! నా యందే మనస్సు నిలిపిన అట్టివారిని నేనే ఈ మృత్యురూప సంసార సాగరం నుండి అచిరకాలంలోనే ఉద్ధరిస్తాను.**

**శ్లో|| మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ|**
**నివశిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః|| (8)**

**తా|| నా యందే మనస్సును నిలుపు. నాలోనే బుద్ధిని చొప్పించు. ఆపైన నాలోనే నివసిస్తావు. సందేహం లేదు.**

**శ్లో|| అథ చిత్తం సమాధాతుం నశక్నోషి మయిస్థిరం|**
**అభ్యాసయోగేన తతః మామిచ్ఛాప్తుం ధనంజయ!|| (9)**

**తా|| ధనంజయా! ఒకవేళ చిత్తాన్ని నాయందు స్థిరంగా నిలుపుటకు శక్తిలేకపోతే అప్పుడు అభ్యాసయోగంతో నన్ను పొందటానికి ప్రయత్నించు.**

**శ్లో|| అభ్యాసేఽప్య సమర్థోఽసి మత్కర్మ పరమోభవ|**
**మదర్థ మపి కర్మాణి కుర్వన్ సిద్ధి మవాప్స్యసి|| (10)**

**తా|| అభ్యాసం చెయ్యటానికి కూడా నీవు అసమర్థుడివైతే నాకు సంబంధించిన కర్మలలో నిమగ్నం కా! నా కొరకు కర్మలు చేస్తున్నప్పటికీ సిద్ధిని పొందుతావు.**

**శ్లో|| అథైతదప్య శక్తోఽసి కర్తుం మద్యోగ మాశ్రితః|**
**సర్వకర్మ ఫలత్యాగం తతః కురు యతాత్మవాన్|| (11)**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

WWW.SRICHALAPATHIRAO.COM

**తా||** ఇక నాకొరకే కర్మలు చేయటానికి కూడా శక్తి లేనివాడవైతే ఇక అప్పుడు ప్రయత్నంతో సమస్త కర్మల యొక్క ఫలాన్ని విడిచిపెట్టు.

**శ్లో||** శ్రేయోహి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే|
ధ్యానాత్ కర్మఫలత్యాగః త్యాగాచ్ఛాంతిరనంతరం|| **(12)**

**తా||** అభ్యాసం కన్న జ్ఞానం శ్రేష్ఠం. జ్ఞానం కన్న ధ్యానం మేలైనది. ధ్యానం కన్న కర్మఫలత్యాగం ఎక్కువైనది. త్యాగం తరువాత శాంతి లభిస్తుంది.

**శ్లో||** అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ|
నిర్మమో నిరహంకారః సమదుఃఖ సుఖ క్షమీ|| **(13)**

**తా||** సమస్త ప్రాణులనూ ద్వేషించనవాడు; అందరిపట్ల స్నేహభావం గలవాడు; దీనులపట్ల దయగలవాడు; మమకారము, అహంకారము లేనివాడు, సుఖదుఃఖము లందు సమభావం గలవాడు, క్షమాగుణం గలవాడు –

**శ్లో||** సంతుష్ట స్సతతం యోగీ యతాత్మా దృఢ నిశ్చయః|
మయ్యర్పిత మనోబుద్ధిః యోమద్భక్తస్సమేప్రియః|| **(14)**

**తా||** ఎల్లప్పుడూ సంతుష్టి గలవాడు, యోగయుక్తుడు, మనస్సు స్వాధీనంలో ఉన్నవాడు, దృఢ నిశ్చయం గలవాడు, మనోబుద్ధులను నాకు అర్పించినవాడు అయిన ఏ భక్తుడు కలడో అతడు నాకు ప్రియుడు.

**శ్లో||** యస్మాన్నో ద్విజతే లోకః లోకాన్నో ద్విజతే చయః|
హర్షా మర్ష భయోద్వేగైః ముక్తో యస్సచ మేప్రియః|| **(15)**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**తా|| ఎవరివల్ల లోకానికి భయంకలగదో; లోకం వల్ల ఎవరికి భయం కలగదో; సంతోషం, అసూయ, భయం, ఉద్వేగాల నుండి ఎవడు ముక్తుడో అతడే నాకు ప్రియుడు.**

**శ్లో|| అనపేక్షః శుచిర్దక్షః ఉదాసీనో గతవ్యధః|**
**సర్వారంభ పరిత్యాగీ యోమద్భక్తస్సమే ప్రియః||** **(16)**

**తా|| అపేక్షలేనివాడు, శుచిగా ఉండేవాడు, దక్షత గలవాడు, ఉదాసీనుడు, వ్యధలు నశించినవాడు, కార్యారంభంలో కర్తృత్వం లేనివాడు అయిన నా భక్తుడు నాకెంతో ఇష్టుడు.**

**శ్లో|| యోన హృష్యతి నద్వేష్టి నశోచతి న కాంక్షతి|**
**శుభా శుభ పరిత్యాగీ భక్తి మాన్యస్సమేప్రియః||** **(17)**

**తా|| ఎవడు సంతోషించడో, ద్వేషించడో, శోకించడో, కాంక్షించడో, శుభాశుభాలను వదిలివేస్తాడో అట్టి భక్తుడే నాకు ప్రియుడు.**

**శ్లో|| సమశ్శత్రౌచ మిత్రేచ తథా మానావ మానయోః|**
**శీతోష్ణ సుఖదుఃఖేషు సమస్సంగ వివర్జితః||** **(18)**

**తా|| శత్రువుల యందు, మిత్రులయందు సమంగా ప్రవర్తించేవాడు, అలాగే మానావమానములయందు, శీతోష్ణములయందు, సుఖదుఃఖములయందు సమంగా ఉండేవాడు, సంగభావాన్ని విడిచిన వాడు(నా ప్రియభక్తుడు).**

**శ్లో|| తుల్యనిందాస్తుతిర్మౌనీ సంతుష్టో యేనకేనచిత్|**
**అనికేతః స్థిరమతిః భక్తిమాన్ మే ప్రియోనరః||** **(19)**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**తా|| నిందాస్తుతులను సమంగా భావించేవాడు, మౌనంగా ఉండేవాడు, ఉన్న దానితో సంతృప్తి చెందేవాడు, నియమిత స్థానం లేనివాడు, స్థిరబుద్ధి గలవాడు అయిన భక్తుడు నాకు ప్రియుడు.**

**శ్లో|| యేతు ధర్మ్యామృత మిదం యథోక్తం పర్యుపాసతే|**
**శ్రద్ధధానా మత్పరమాః భక్తాస్తే2తీవమే ప్రియాః|| (20)**

**తా|| ఎవరైతే శ్రద్ధావంతులై, నన్నే పరమగతిగా నమ్మి, ఈ అమృతరూప ధర్మమును పైన చెప్పిన విధంగా ఉపాసిస్తారో అట్టి భక్తులు నాకు పరమప్రియులు.**

**గద్యం:- ఓం తత్సత్ ఇతి శ్రీమత్ భగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మావిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే భక్తియోగోనామ ద్వాదశోధ్యాయః||**


Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225
WWW.SRICHALAPATHIRAO.COM

**Audio CD, Video DVD, Book, Pen Drive, External Hard Disk రూపములలో క్రింద వివరించిన గ్రంధములు (సంపూర్ణ వ్యాఖ్య సహితంగా) మావద్ద అందుబాటులో గలవు**

**I. మహాభారతం : ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వం, విరాటపర్వం, ఉద్యోగపర్వం, భీష్మపర్వం.... శాంతిపర్వం; జీవనసత్యాలు; ధర్మాధర్మ విశ్లేషణ; ద్రౌపది; కర్ణుడు; ప్రశ్నలు – సమాధానములు ; మహాభారతంలోని రామాయణం;**

**II. ఆధ్యాత్మిక గ్రంధములు : కర్మసిద్ధాంతం, జీవుల సుడిగుండాలు, ప్రశాంత జీవనానికి 18 సూత్రములు, మరణాన్ని మంగళప్రదంచేసుకో, ఆధ్యాత్మిక జీవనం, శ్రీ శంకరాద్వైత వ్యాసమాల, ప్రశ్నలు - సమాధానములు;**

**III. ప్రకరణ గ్రంధములు : తత్త్వబోధ, భజగోవిందం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, ఆత్మవిద్యావిలాసం, ఉపదేశసారం, ఆత్మబోధ, అద్వైతసారం, సాధనపంచకం, వివేక చూడామణి, నిర్వాణషట్కం**

**IV. శ్రీమద్భగవద్గీత : 1-18 అధ్యాయములు**

**V. ఉపనిషత్తులు :- ఈశావాస్య, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, గర్భ, సూర్య, దర్శన, తారసార, మహావాక్య, పంచబ్రహ్మ, గోపాలతాపిన్య, వరాహ, శాట్యాయనీ, హయగ్రీవ, దత్తాత్రేయ, గారుడ, కలిసంతరణ, జాబాలి, సౌభాగ్యలక్ష్మి, సరస్వతీరహస్య, బహ్వృచ, ముక్తిక**

**VI.భక్తి: శ్రీమద్భాగవతం,శ్రీనారదభక్తిసూత్రములు,శ్రీకృష్ణఅష్టోత్తరశతనామావళి**

**VII. బ్రహ్మసూత్రములు : శ్రీ బాదరాయణ విరచిత బ్రహ్మసూత్రములు**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**VIII. గురువు :** శ్రీ గురుగీత, గురువు యొక్క అవసరము, ఆషాఢ / గురు / వ్యాస పూర్ణిమ ప్రాధాన్యత, గురువును ఎలా గుర్తించి సేవించాలి, ఎందుకు ?, గురువు పట్ల శిష్యుని కర్తవ్యం, గురూపదేశం, గురువు యొక్క ఆవశ్యకత, గురువు యొక్క అనుగ్రహం ఎందుకు ? ఎలా పొందాలి ?, గురు పాదతీర్థం

**IX. సాధనలు :** పరమార్ధ సాధనలు, సమాధి అభ్యాసం

**X. ఇతర గ్రంధములు :** మహాత్ముల సూక్తులు, ఉత్తమ జీవనవిధానం, పరమార్ధ సాధనలు , మోక్ష సాధనా రహస్యం , ధ్యానం - ప్రయోజనములు, సో2హం భావన ద్వారా ముక్తి

**XI. మరెన్నో ఇతర గ్రంధములు**

**Please Contact :**

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 9538858115**

WWW.SRICHALAPATHIRAO.COM